తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి
సోమవారం
05 మే 2026
పేజీలు : 8





# ధాన్యం సేకరణను వేగవంతం చేయాలి

## కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** జిల్లాలో ధాన్యం సేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని, ఎక్కడా జాప్యానికి తావులేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం నల్గొండ రైస్ ఇండస్ట్రీ, వజ్ర రైస్ ఇండ్రస్ట్రి, జాజిరెడ్డిగూడెం మండలంలోని తిమ్మాపురం ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు ప్రక్రియ, తూకాలు, రవాణా ఏర్పాట్లను ఆయన స్వయంగా పర్యవేక్షించారు. రైస్ మిల్లర్ల వద్ద ధాన్యం అన్‌లోడింగ్ ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం జరగకూడదని స్పష్టం చేశారు.లారీలు మిల్లుల వద్ద గంటల తరబడి వేచి ఉండకుండా చూడాలని, నిబంధనలు అతిక్రమించే మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రానున్న రెండు రోజుల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, రైతులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తడవకుండా ఉండేందుకు సరిపడా టార్పాలిన్లను అందుబాటు లో ఉంచా లని సిబ్బందిని ఆదేశించారు. రైతులు సైతం తమ ధాన్యాన్ని ఆరబెట్టి, నాణ్యతా ప్రమాణాల ప్రకారం కేంద్రాలకు తీసుకు రావాలని సూచించారు. కేంద్రాల నుంచి మిల్లులకు ధాన్యం తరలింపును ఎప్పటికప్పుడు పర్య వేక్షించాలని పౌరసరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు. గడువులోగా ధాన్యం సేకరణ పూర్తి చేసి రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడటమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై జిల్లా మేనేజర్ శ్రీధర్ రెడ్డి, తహసిల్దార్ కృష్ణయ్య, ఏఎస్ఓ శ్రీనివాస్ రెడ్డి, జాజిరెడ్డి గూడెం తహసిల్దార్ శ్రీకాంత్, ఎంపీడీవో ఝాన్సీ, ఏపిఎం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిపై సమీక్షిస్తున్న ఎంపీడీవో చండీరాణి

## రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు : ఎంపీడీవో చండీరాణి, అభివృద్ధి పనులపై అధికారుల సమీక్ష



**గుండాల, మే 4 (జనంసాక్షి) :** పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక కార్యదర్శి ఆదేశాల మేరకు 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సమీక్ష సమావేశాన్ని గుండాల మండల కేంద్రంలోని రైతు వేదికలో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ క్షేత్రస్థాయి సిబ్బంది తో నిర్వహించారు.

**సమావేశంలో చర్చించిన ముఖ్యాంశాలు :**


**రికార్డుల నిర్వహణ:**
పంచాయతీ కార్యదర్శులు కార్యాలయానికి సంబంధించిన అన్ని రికార్డులను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. నివేదికల నమోదులో ఆలస్యం చేయకూడదని, రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలని స్పష్టం చేశారు.

**సౌర విద్యుత్ వినియోగం :**
ఇండ్లపై సౌర విద్యుత్ ఏర్పాటు వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని, మిగిలిన విద్యుత్‌ను ప్రభుత్వానికి అమ్మడం ద్వారా ఆదాయం పొందే అవకాశం ఉందని తెలిపారు.

**నీటి సంరక్షణ :**
ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతల నిర్మాణాలపై అవగాహన కల్పించి, భూగర్భ జలాల పెంపునకు కృషి చేయాలని సూచించారు.

**వేసవి జాగ్రత్తలు :**
పెరుగుతున్న ఎండల దృష్ట్యా కూలీలకు పని ప్రదేశాల్లో నీడ, చల్లని తాగునీరు మరియు అత్యవసర మందులను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.

**వివరాల ధృవీకరణ :**
ఉపాధి కూలీల వ్యక్తిగత వివరాల ధృవీకరణ (వేలిముద్రల సేకరణ) ప్రక్రియను వంద శాతం పూర్తి చేయాలని, అలాగే మొక్కల పెంపక కేంద్రాల (నర్సరీల) పర్యవేక్షణ నిరంతరం కొనసాగాలని పేర్కొన్నారు. ప్రభుత్వ లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని అధికారులు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని గ్రామాల సర్పంచులు, పంచాయతీరాజ్ ఏఈ దామోదర్, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ ఎపిఓ, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# పది ఏళ్లుగా ఖాళీ కుర్చీ

- ఆయుర్వేద వైద్యం లేక 20 గ్రామాల ప్రజల ఆవేదన
- ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన మాజీ సర్పంచ్ మందడి ఇజ్రాయిల్

వార్తా లోపలి పేజీలో

# ఎండల ప్రతాపం – జనం విలవిల

## భానుడి ప్రతాపానికి నిర్మానుష్యంగా మారిన రోడ్డులు



**చింతలపాలెం (జనంసాక్షి):** మే నెల ప్రారంభమవడంతో ఉష్ణోగ్రతలు గరిష్ట స్థాయిలో నమోదవుతున్నాయి.భానుడి ప్రతాపానికి చింతలపాలెం మండల కేంద్రంలో మేళ్లచెరువు రహదా రిలో నిర్మానుష్యంగా మారిన రోడ్డులు , ఉష్ణోగ్రతలు అసాధారణంగా పెరగడం వల్ల ఉక్కపోత, వడగాల్పులు పెరుగుతున్నాయి, మధ్యాహ్నం సమయాల్లో రోడ్లు నిర్మానుష్యం గా మారుతున్నాయి. పనులు లేనిదే ఎవరూ బయటకు రావ డం లేదు. వడదెబ్బ తగిలే అవకాశం ఉన్నందున,ప్రజలు జాగ్రత్తగా ఉండాలి. ఎక్కువ నీరు తాగాలి దాహం వేయక పోయినా తరచుగా నీరు,మజ్జిగ,కొబ్బరినీళ్లు తీసుకోవాలి. మధ్యాహ్నం బయటకు రావద్దు, వీలైనంత వరకు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు బయట తిరగకపోవడం మంచిది.బయటకు వెళ్ళాల్సి వస్తే టోపీ,సన్ గ్లాసెస్,కాటన్ దుస్తులు ధరించాలి. ప్రస్తుతానికి ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున, తగిన జాగ్రత్తలు తీసుకోవడం అవసరం.

# కన్నెర్ర చేసిన మొక్కజొన్నల రైతులు

- ఖమ్మం-వరంగల్ జాతీయ రహదారిపై రైతుల రాస్తారోకో... ధర్నా
- భారీగా నిలిచిపోయిన వాహనాలు..
- తిరుమలాయపాలెం మండలంలో మొక్కజొన్న రైతుల మరోసారి రోడ్డెక్కారు..



**తిరుమలాయపాలెం, మే 4(జనంసాక్షి)**
అకాల వర్షాల దెబ్బకు తడిసి ముద్దయిన మొక్కజొన్న పంటను కొనుగోలు చేయాలంటూ తిరుమలాయపాలెం మండలం లోని రైతులు ఆగ్రహంతో రోడ్డెక్కారు. సోమవారం ఖమ్మం?వరంగల్ జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించడంతో రెండు గంటల పాటు ట్రాఫిక్ పూర్తిగా స్తంభించింది. భారీగా వాహనాలు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

మండలంలోని ఆదివారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి తిరుమలాయపాలెం మండలంలోని బచ్చోడు పిండిప్రోలు కొనుగోలు కేంద్రాలలో మొక్కజొన్నలు పూర్తిగా తడిసి ముద్దయినాయి తమ పండించిన పంట వర్షాపనం కావడంతో పలు గ్రామాలకు చెందిన రైతులు తమ పంటను కల్లాలలో ఆరబోసినప్పటికీ అకాల వర్షాలతో పూర్తిగా తడిసిపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంట నష్టపోయినా, కొనుగోలు కేంద్రాలు వద్ద పిఎసిఎస్ అధికారులు స్పందించకపోవడంతో రైతులు నిరాశతో ఆందోళనకు దిగారు.

**ఎనగందుల సత్యనారాయణ పిండిప్రోలు రైతులు మాట్లాడుతు..**

"ఆరుగాలం కష్టపడి పండించిన ఆ పంట 20 రోజుల క్రితం కొనుగోలు కేంద్రానికి తీస్తూ వస్తే 20 రోజుల నుండి ప్రభుత్వ అధికారులు ప్రేమ శాతంతో కొన్ని రోజులు డిజిల్ కొరతతో కొన్ని రోజులు బస్తాల లేమిటో కొన్ని రోజులు లారీలు ట్రాన్స్పోర్ట్ కు రావటం లేదని కొన్ని రోజులు క్యాప్సికం చేసి కాటాలు పెట్టకపోవడం మూలంగా తమ పంట అకాల వర్షానికి నాశనం అయింది. ఇప్పుడు కనీసం తడిసిన మొక్కజొన్నను అయినా ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలి. లేకపోతే మేము తీవ్ర నష్టాల్లో మునిగిపోతాం" అని పేర్కొన్నారు.

స్థానిక మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నియోజకవర్గంలోనే రైతులు ఇలాంటి పరిస్థితిని ఎదుర్కోవడం విచారకరమని వారు అన్నారు. నిన్న బచ్చుడు గ్రామంలో జరిగిన ప్రజా దర్బార్‌కు వస్తూ వెళు న్న సమయంలో రోడ్డుపై ఆరబోసిన తడిసిన ధాన్యాన్ని చూసి అయినా మంత్రి కనీసం దిగి మందలింపు చర్య కూడా చెయ్యకపోవడం అది మమ్ములను ఎంతో బాధకు గురి చేసిందని రైతును రాజు చేస్తామని చెప్పి రైతు బాధను పట్టించుకోనప్పుడు రైతుని ఎలా రాజులు చేస్తారని ఓ పేదరైతు దీనంగా ప్రశ్నిస్తున్నారు. రైతులతో మాట్లాడలేని మంత్రి ప్రజా దర్బారు పెడితేనేంటి పెట్టకపోతే నేంటె అని చిన్న సన్న కారు రైతులు తమ ఆవేదనను వెల్లబుచ్చుతున్నారు. రైతులు కష్టంలో ఉన్నప్పుడు కంటనీరు తడిపెడుతున్నప్పుడు తమ పంటను చూసి లబోదిబోమంటున్నప్పుడు పట్టించుకోని నాయకుడు ప్రజా దర్బార్ ద్వారా ఏ ప్రజా సమస్యలు పరిష్కరిస్తారని ఆరోపిస్తున్నారు.

**సంగం మల్లయ్య రైతు ఆవేదన (తెట్టెలపాడు గ్రామం):.**
"మేము చిన్న రైతులం. అప్పులు తీసుకుని పంట వేసాం. ఇప్పుడు వర్షం పడి పంట పాడైంది. ప్రభుత్వమే మాకు ఆదుకోవాలి. కొనుగోలు చేయకపోతే మా పరిస్థితి దయనీయంగా మారుతుంది" అని వాపోయాడు. ప్రభుత్వ అధికారుల సలహాల మేరకు పత్తి పంటను కోల్పోయిన మేము ప్రత్యామ్నాయ పంటగా మొక్కజొన్నను సాగు చేశాను అదృష్టం బాగుంది మొక్కజొన్న పంట ఎకరాకు 40 నుంచి 45 కింతల వరకు దిగుబడి వచ్చింది మా కష్టాలు దెబ్బతాయని అనుకున్నాను కానీ ప్రభుత్వ అధికారుల తీరు మార్పిడి అధికారుల తీరు మమ్ములను నిండా ముంచిందని 15 రోజుల క్రితం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే ఇప్పటి వరకి ఒక్క లారీ లోడు కూడా మార్పిడితో తరలించలేదని కాటాలు వెయ్యక మమ్మల్ని నట్టేట ముంచినారని తమ దీనగాథను వెల్లబుచ్చినాడు. వర్షానికి తడిసి బుద్ధయిన మా పంటను తక్షణమే గింజ లేకుండా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని లేదంటే మాకు మరణమే శరణ్యమని రైతులు తమ ఘోషను వినిపిస్తున్నారు.

**జక్కుల వీరన్న : కౌలు రైతు వేదన ( కేశవాపురం గ్రామం):**
"మాకు భూమి కూడా సొంతం కాదు. కౌలు తీసుకుని పంట పండిస్తే ఇదే పరిస్థితి. పెట్టిన పెట్టుబడి కూడా రాదు. రైతులను నిండా మించిన మార్కుపేట అధికారులపై తక్షణ చర్యలు తీసుకొని మా పంటను కొనుగోలు చేసి ఆదుకోవాలని తిరుమలాయపాలెం మండలంలో పౌలు రైతు పరిస్థితి మరీ దారుణంగా ఉందని పంట వేసిన తర్వాత వ్యవసాయ అధికారులు తీరు మారిందని పంట వేసే వరకు వారి సూచనలు సలహా మేరకు పాటించామని తీర పంట కోతకు వచ్చిన తర్వాత మేము చేసేదేముంది అంతా ప్రభుత్వమే చేస్తుందని కొనుగోలు చేయాలంటే ప్రభుత్వం ముందుకు రావాలని రెండు లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తిని అందించిన తిరుమలాయపాలెం మండలంలో 50 వేల మెట్రిక్ తనులే కొంటామని అధికారులు చెప్పటం విడ్డూరంగా ఉందని ఎకరాకు 42 దిగుబడి వస్తే ప్రభుత్వం 26 క్వింటాలు మాత్రమే ఉంటా ఉంటుందని మరి మిగతా 16 కింటాలు ఎవరి దగ్గర అమ్ముకోవాలని ఆ కౌలు రైతునంగా దీనంగా ప్రశ్నిస్తున్నారు .అధికారులు వెంటనే స్పందించి తడిసిన ధాన్యాన్ని కొనాలి" అని కోరాడు.

**టీఆర్ఎస్ నాయకుడు బిల్లగిరి ధనుంజయ మాట్లాడుతూ**
"రైతుల సమస్యలు నిజంగా తీవ్రమైనవే. వెంటనే అధికారులు స్పందించి తడిసిన మొక్కజొన్నను కొనుగోలు చేయాలి. ప్రభుత్వం రైతుల పక్షాన నిలబడాలి" అని అన్నారు. గత నెలలో రైతుల ఆందోళన దృష్ట్యా ఇక్కడ కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు సుమారుగా 20 రోజులు దాటింది కానీ ఇప్పటివరకు ఒక్క లారీ లోడు కూడా ఇక్కడ నుండి లిఫ్ట్ చేయలేదు. ఇక్కడ కొనుగోలు కేంద్రం పిఎసిఎస్ వారు రైతులను నానా రకాలుగా ఇబ్బందులు పెడుతూ హమాలీ లేరని బస్తాలు లేవని తేమసేతం రాలేదని ఖాతాలు లేవని ఇలా అనే రకాల ఇబ్బందులకు గురి చేస్తున్నారే తప్ప పంటను కొనుగోలు చేసే వారు లేకపోలేదు. తిరుమలాయపాలెం మండలం లో రెండు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి జరిగిందని కానీ ప్రభుత్వం నుండి మాకు 50 వేల మెట్రిక్ టన్నులకే పర్మిషన్ ఉందని స్వయానా కలెక్టర్ పత్రికా ప్రకటనల ద్వారా సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయటం చాలా విడ్డూరంగా ఉంది. పిండిప్రోలు కొనుగోలు కేంద్రంలో రైతుల ధాన్యం అమ్మకానికి సిద్ధంగా ఆరవదీసి మాచర్ శాతం వచ్చి ఆటాలకు సిద్ధంగా ఉంచింది కానీ అనుకోకుండా నిన్న వచ్చిన అకాల వర్షానికి పూర్తిగా తడిసి వర్షార్పణం అయ్యింది కాటాలు పెట్టిన బస్తాలు కూడా పూర్తిగా నీటిలోనే ఉండిపోయినాయి. నిన్న వచ్చిన గాలి దుమ్ము వర్షానికి దిక్కుతో తోచని స్థితిలో రైతు తమ పంట ముఖం చూస్తూ కన్నీరు మున్నీరవుతున్నారు ఆదుకునే నాథుడు లేరని మా పంట దరి చేరేది ఎలా అని య ప్రభుత్వ అధికారులారా మీకు లారీలు దొరకకపోతే చెప్పండి మేమే లారీలు పంపిస్తాం కానీ ధాన్యాన్ని కొనుగోలు చేయండి మీకు గోడౌన్స్ లేకపోతే రైతు వేదికలు ఇంకా ప్రభుత్వ భవనాలలో ధాన్యాన్ని సేకరించి దాచిపెట్టండి రైతుని మాత్రం ఇబ్బంది పెట్టి హరికోస పెట్టకండి. అసలు మీరు కొంటారా లేదా ఈ పరిణామాల ద్వారా రైతును బాధ పెడితే తట్టుకోలేక ప్రైవేట్ లో దళారులు దోచుకునే లాగా ప్రయత్నాలు చేస్తున్నారా మీరు మాకు స్పష్టమైన హామీ ఇస్తేనే తప్ప ఈ ధర్నాను విరమించేది లేదని ఈ సందర్భంగా తెలియజేశారు వచ్చారు. రైతుల ధర్నా వద్దకు అగ్రికల్చర్ ఏవో, డిప్యూటీ తాసిల్దార్, స్థానిక ఎస్సై వచ్చి ధర్నాను విరమించమని అడిగినప్పుడు మాకు జాయింట్ కలెక్టర్ ఏదైనా భరోసా ఇస్తే తప్ప మేము విరమించేది లేదని కటాకండిగా చెప్పడం జరిగింది. చరవాణిలో జాయింట్ కలెక్టర్ స్పందించి రెండు రోజుల్లో అక్కడి నుంచి ధాన్యాన్ని పూర్తిగా తరలిస్తామని మాట రెండు పొడి ముక్కలు చెప్పినారు అంతకుముందు వారిచ్చిన భరోసా ఏమీ లేదు ఈరోజు ఎంసెట్ ఎగ్జామ్ ఉందని పిల్లల భవిష్యత్తు ఈ ట్రాఫిక్ ద్వారా ఇబ్బంది అవుతుందని స్థానిక ఎస్సై గారు కోరడంతో స్థానిక ఎస్సై కూచిపూడి జగదీష్ సలహా సూచన మేరకు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ధర్నాను విరమించినట్లు ధనుంజయ్ తెలిపినారు . జాయింట్ కలెక్టర్ ఇచ్చిన రెండు ముక్కల హామీతో ఈరోజు ధర్నాను విరమిస్తున్నామని రెండు రోజుల్లో ధాన్యాన్ని పూర్తిగా తరలించకపోతే తిరిగి ఇదే రోడ్డుపై మరల ధర్నాలు చేయవలసి వస్తుందని స్పష్టం చేశారు. తిరుమలాయపాలెం మండలంలో బ్లాక్ సాయిల్ ఉండటం వలన పంట ఉత్పత్తి దిగుబడి అధికంగా వచ్చిందని ఉత్పత్తి జరిగింది ఆ ఉత్పత్తిని కొనుగోలు శక్తి మీ దగ్గర లేకపోతే బహిరంగంగానే ప్రైవేట్ లో అమ్ముకోమని ఒక ప్రభుత్వ ప్రకటన ఇచ్చి ఉంటే రైతులు స్వచ్ఛందంగా తమ పంటను ఎంతకు ఒకంతకు అమ్ముకునేవారని ఇలా పంటను వర్షాపనం చేసుకునే వారు కాదని చాలామంది రైతులు ఈరోజు వర్షార్పణ కారణంగా తట్టుకోలేక ప్రైవేట్ లో 1600, 1700కు అమ్ముకుంటున్నారని, ప్రభుత్వ అధికారుల సలహా మేరకు రైతులు అప్పులు తెచ్చి కొప్పులు పెట్టి మొక్కజొన్నను సాగు చేసి అధిక దిగుబడితో పంటలు పండినందుకు సంతోషంతో పంటను మార్క్ ఫైడ్ వారు ప్రభుత్వ మద్దతు కొరకు అమ్ముకోచ్చన్న ఉద్దేశంతో మార్పిడికు తీసుకొచ్చారని తమ రక్తాన్ని చెమటగా మార్చి ఈరోజు ఈ పంటను తీసుకొచ్చి కళ్ళల్లో ఆరబోశారని చివరకు ఆ పంట కాస్త కన్నీటి పాలు అయిందని రైతుల ఆవేదనను దగ్గరగా చూసి తమ మనోవేదనను తెలియజేసినారు. ఈ పరిస్థితులు ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో వ్యవసాయం జోలికి ఏ రైతు కూడా రాడని చిన్న సన్నకారు రైతులకు కౌలుకు తీసుకొని రైతుగా దర్జాగా బతుకుచ్చని ఆశతో పంటలు వేస్తే చివరిగా పంటలు కాస్త కన్నీరుగా మారుతున్నాయని పిల్లలను చదివించుకునే పరిస్థితి లేరని రాబోయే రోజుల్లో ఇలానే పరిస్థితులు కొనసాగితే వ్యవసాయం జోలికి ఏ రైతు కూడా రాదని రాష్ట్రంలో అన్నదాత అనే వాడే ఉండడని అందుకనే రైతును నిరుత్సాహపరచకుండా మీరు ఏదైతే రైతును రాజు చేస్తామన్నారు అదే విధంగా నిర్ణయాలు తీసుకొని రైతు కంట కన్నీరు రాకుండా రైతు పండించిన ప్రతి దాన్యపు గింజను కొనుగోలు చేసి రైతు ముఖంలో చిరునవ్వులు నింపాలని ధనుంజయ్ కోరినారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ మండల నాయకులు బిల్లగిరి ధనుంజయ్ చిర్రా కృష్ణయ్య పిండిప్రోలు గ్రామ ఉపసర్పంచ్ చామకూరి రాజు తెట్టెలపాడు గ్రామ ఉపసర్పంచ్ పంతంగి లక్ష్మీనారాయణ జక్కుల వీరన్న ఎల్లె కోటయ్య ఎల్లే ఉప్పలయ్య తొర్రికొండ వెంకటనారాయణ అంబడిపూడి రంగారావు దొంతగాని లాలు దొంతగాని వెంకన్న దొంతగాని నాగేశ్వరరావు బిల్లగిరి వెంకటేశ్వర్లు నాతి సత్యనారాయణ చామకూరి సునీల్ చిట్టి ఎనగందుల సత్యనారాయణ వైకుంఠం బొమ్మగాని బాబు బొమ్మగాని మహేష్ సోమనబోయిన వెంకన్న సంఘం మల్లయ్య ఈర్ల వీరన్న నర్సింగ్ వీరన్న పులు గుజ్జ ఉపేంద్ర పుసులూరి నాగమణి పుసులూరి ఉమా తదితరులు పాల్గొన్నారు.

## నేతన్నకు ఆరోగ్య భద్రత క్యాంపు ఏర్పాటు

**వైద్య శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ పల్లె సంతోష్ గౌడ్**

**రాజాపేట మే 4( జనంసాక్షి):**
నేతన్నకు ఆరోగ్య భద్రత ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మంగళవారం రాజాపేట మండలంలోని రఘునాథపురం గ్రామములో చేనేత కార్మికులకు ప్రత్యేక ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ కార్య క్రమాన్ని సర్పంచ్ పల్లె సంతోష్ గౌడ్ ప్రారంభించారు. ఈ శిబిరంలో జనరల్ ఫిజిషియాన్, ఆర్థో, కంటి పరీక్షలు నిర్వహినీచారు. సుమారు 99 మంది చేనేత కార్మికులు వైద్య పరీక్షలు చేయించుకున్నారు ఈ శిబిరమును జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ వంశీ కృష్ణ ఆకస్మికంగా తనిఖీ



చేశారు. ఈ కార్యక్రమములో మండల వైద్యాధికారి డాక్టర్ మోస్సెస్ రాజ్, జనరల్ ఫిజీషియన్, డాక్టర్ కిరణ్ ఆర్థోపెడిక్, డాక్టర్ నబీలా ఆప్తమాలజిస్ట్, సూపర్వైజర్ విజయలక్ష్మి , చైతన్య, మానస, ఉషారాణి హెల్త్ అసిస్టెంట్ ఉపేందర్, కవిత , టీబి సూపర్ వైసర్ జ్యోతి, ల్యాబ్ టెక్నీషియన్ నటేష్, ఎక్సరే టెక్నీషియన్ ఉమేష్ మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉత్తమ విద్యార్థులకు పాలకవర్గం సత్కారం

**రాజాపేట,మే4(జనంసాక్షి):**
రాజాపేట పట్టణ కేంద్రంలో ని ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ౹ూఅ పరీక్షల్లో 100% ఉత్తీర్ణత సాధించిన సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులకు, అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులని సర్పంచ్ కోయ మధు ,ఉపసర్పంచ్ నమిలే కేదారి,వార్డు సభ్యులు సోమవారం అభినందనలు తెలియజేస్తు సత్కరించారు .ఈ కార్యక్రమములో సర్పంచ్ కోయ మధు పాఠశాల హెచ్ఎం ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ముందు ముందు ఇంకా మరిన్ని విజయాలు సాధించాలని తెలిపారు.



# రైస్ మిలర్ల దోపిడీని అరికట్టాలి

## సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెపురం రాజు



**గుండాల మే 4 (జనంసాక్షి):** మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తాలు,తరుగు పేరుతో రైస్ మిల్లర్లు రైతులను చేస్తున్న దోపిడీ అరికట్టి ధాన్యం కాంటాలు,ఎగుమతి, దిగుమతు లను వేగవంతం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు మద్దెపురం రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సోమవారం జిల్లా పార్టీ పిలుపు మేరకు మండలంలోని నూనెగూడెం, మరిపడిగ గ్రామాలలోని ఐకేపీ,పిఏసియస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పరిశీలించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రాన్సుపోర్టు కాంట్రాక్టర్ కాంటా వేసిన ధాన్యం బస్తాలకు సరిపడా లారీలను కల్లాల వద్దకు పంపాలని డిమాండ్ చేశారు.రైతులు తమ ధాన్యపు రాసులను కొనుగోలు కేంద్రాలలో పోసి నెల రోజులుగా నిల్వ ఉండటంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,ఆరుకాలం కష్టపడి పండించిన పంటను ప్రభుత్వ మద్దతు ధరకు అమ్ముకునేందుకు చాలా అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఆలస్యంగా ప్రారంభించి నామమాత్రంగా కాంటాలు వేయటం వల్ల రైతులు రోజుల తరబడి ధాన్యపు రాసుల వద్ద పడిగాపులు పడున్నారని పేర్కొన్నారు కాంటా వేసిన ధాన్యం బస్తాలు లారీలలో రైస్ మిల్లుకు తరలించినప్పటికి రైస్ మిల్లు యజమానులు వెంటనే దిగుమతి చేయకుండా బి గ్రేడ్ వేసి తాలు,తరుగు పేరుతో క్వింటాలుకు ఐదు కేజీలు కట్ చేసేందుకు అనుమతిస్తేనే లోడ్ దించు కుంటామని రైతులను ఇబ్బందులకు గురించేస్తున్నారని అన్నారు అకాల వర్షాలు వాతావరణ మార్పులతో దాన్యం తడిసిపోతుందనే భయం తో రైతులు ఆందోళన చెందుతున్నారని కొనుగోలు కేంద్రాలలో పెద్దఎత్తున నిల్వలు పేరుకుపోవడం, బహిరంగ ప్రదేశాలలో దాన్యం నిల్వ ఉంచడం వల్ల రైతులకు తీరని నష్టం జరుగుతుందని అన్నారు. మద్దత్తు ధర చెల్లించవలసిన ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం,అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరించడం రైతులకు అన్యాయం చేయడమేనని అన్నారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో దాన్యం రాసులు,రైస్ మిల్లులను ప్రత్యక్షంగా పరిశీలించి కొనుగోళ్ళు వేగవంతం చేసి,రైతులు నష్టపోకుండా ఆదుకోవాలని కోరారు ఈకార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు అనంతుల అంజయ్య,పెద్ద రామయ్య,రైతులు శ్రీనివాస్ రెడ్డి బిక్షం రెడ్డి పానుగంటి ఎల్లయ్య, లింగస్వామి, పూలమ్మ,సాయి పాల్గొన్నారు.



## బిజెపి విజయంపై సంబరాలు

### ఖమ్మంలో కార్యకర్తల ఆనందోత్సవాలు

**ఖమ్మం, (జనంసాక్షి ) :**
పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాల్లో భారతీయ జనతా పార్టీ గెలుపును పురస్కరించుకొని ఆయుష్మాన్ భారత్, స్వచ్ఛభారత్ జిల్లా కన్వీనర్ పసుమర్తి సతీష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయాలు దేశవ్యాప్తంగా ప్రజలు అభివృద్ధి, పారదర్శక పాలనకు ఇచ్చిన మద్దతు అని ఆయన అభిప్రాయపడ్డారు. “దేశ ప్రజలు అభివృద్ధి పథాన్ని ఎంచుకున్నారు. ఈ విజయాలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంపై ఉన్న నమ్మకానికి నిదర్శనం,” అని సతీష్ పేర్కొన్నారు. ఖమ్మం నగరంలో బిజెపి కార్యకర్తలు భారీ ఎత్తున సంబరాలు నిర్వహించారు. స్వీట్లు పంచి, బాణాసంచా కాల్చుతూ, నినాదాలతో నగరం మారుమోగింది. ముఖ్యంగా యువ కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని పార్టీ విజయాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొని పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలని సంకల్పించారు. రాబోయే రోజుల్లో కూడా ఇదే ఉత్సాహంతో ప్రజల మధ్యకు వెళ్లి పార్టీ సిద్ధాంతాలను విస్తరింపజేస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు ఈశ్వర ప్రగడ రామారావు, రామకృష్ణ, జగదీష్, వేల్పుల సుధాకర్ పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో సాధారణ సమావేశం

నేరేడుచర్ల (జనంసాక్షి):
నేరేడుచర్ల మున్సిపల్ కార్యాలయంలో సోమవారం మున్సిపల్ చైర్మన్ కొణతం చిన వెంకట్ రెడ్డి అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా 2026-27 బడ్జెట్ లో 32 అంశాలు 1.54 కోట్లకు కౌన్సిల్, కో ఆప్షన్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు.ఈ సందర్భంగా వార్డుల్లో డ్రైనేజీ,చెత్త బండి,తాగునీరు,కోతులు కుక్కల బెడద,తదితర సమస్యలు వెంటనే పరిష్కరించాలని అన్ని వార్డుల కౌన్సిలర్లు,కో ఆప్షన్ సభ్యులు చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ...కౌన్సిలర్లు,కో ఆప్షన్ సభ్యులు తెలిపిన అన్ని సమస్యలను వెంటనే పరిష్కరిస్తామన్నారు. మున్సిపాలిటీ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. మున్సిపాలిటీలో అవసరాలను బట్టి నిధులు ఖర్చు చేస్తామన్నారు. 32 అంశాలకు ఏకగ్రీవంగా ఆమోదించిన కౌన్సిల్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల సందీప్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చెన్నబోయిన నాగరాజు,కౌన్సిలర్లు,కో ఆప్షన్ సభ్యులు,విద్యుత్,మిషన్ భగీరథ, మున్సిపల్ ఏఈలు,మున్సిపల్ అధికారులు, పాల్గొన్నారు.



## పిఎసిఎస్ జూలూరు ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**భూదాన్ పోచంపల్లి, మే 4 (జనంసాక్షి):**
మండలంలోని పెద్దరావులపల్లి, పెద్దగూడెం, జగత్‌పల్లి, పిలాయిపల్లి గ్రామాల్లో పిఎసిఎస్ జూలూరు ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను భువనగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ లాలయ్య యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని మధ్యవర్తుల అవసరం లేకుండా నేరుగా ప్రభుత్వానికి విక్రయించుకునే సౌకర్యం కల్పించడమే ఈ కేంద్రాల లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచులు పక్కీరు లత నర్సిరెడ్డి, మోటే బాలకృష్ణ, పెరుమాండ్ల మహాలక్ష్మి, ఇట్టమోని గీతా మహేష్, పిఎసిఎస్ జూలూరు సీఈఓ రెబ్బస్ నర్సింహ్మ, గ్రామ నాయకులు, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

## పది ఏళ్లుగా ఖాళీ కుర్చీ

### ఆయుర్వేద వైద్యం లేక 20 గ్రామాల ప్రజల ఆవేదన

### ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన మాజీ సర్పంచ్ మందడి ఇజ్రాయిల్

**తిరుమలాయపాలెం మే 04 (జనంసాక్షి )**
తిరుమలాయపాలెం మండల పరిధిలోని సుబ్లేడు గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయుర్వేద వైద్యం అందుబాటులో లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఆరోగ్య కేంద్రంలో ఆయుర్వేద వైద్యానికి గదులు ఉన్నప్పటికీ వైద్యుడు లేక కుర్చీ ఖాళీగానే ఉండటం పరిస్థితి దారుణంగా మారిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గత పది సంవత్సరాలుగా ఆయుర్వేద వైద్య సేవలు నిలిచిపోవడంతో చుట్టుపక్కల ఉన్న సుమారు 20 గ్రామాల ప్రజలు ఆయుర్వేద వైద్యం కొరకు తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని అంటున్నారు పదేళ్ల క్రితం ఉన్న ఆయుర్వేద వైద్యుడు బదిలీ అయినప్పటి నుంచి ఆ పోస్టును అధికారులు భర్తీ చేయకపోవడం గమనార్హం ఈ నేపథ్యంలో నెలకొన్న ఇబ్బందులను పరిష్కరించాలని సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో తహసిల్దార్ , ఎంపీడీవో, ఉన్నతాధికారుల సమక్షంలో సుబ్లేడు గ్రామ మాజీ సర్పంచ్ మందడి ఇజ్రాయిల్ వినతి పత్రాన్ని అందజేశారు వెంటనే స్పందించి ఆయుర్వేద వైద్యుని నియమించి ప్రజలకు అందుబాటులో వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ రద్దుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర



పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవడానికి ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని 2008 సంవత్సరంలో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొస్తే 2026 నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని రద్దు చేయాలని కుట్ర చేస్తుందని తెలుగు బిసి ప్రజా సంక్షేమ సంఘం రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు మాదగోని నరేందర్ గౌడ్ విమర్శించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు గత నాలుగు సంవత్సరాల నుంచి విడుదల చేయకపోవడం కొన్ని కళాశాల యజమాన్యం వెళ్లారని రాష్ట్ర ప్రభుత్వం తరపున విద్యార్థుల బలమైన ఇనిపించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కీమును దిశలవారీగా రద్దు చేసే కుట్రలో కోర్టుకు ఇప్పించలేదని దాంతో విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేయొచ్చని అని హైకోర్టు మద్యంతర ఉత్తర్వులు జారీ చేశారని ఫీజు రీయింబర్స్‌మెంట్ యాథా విధగా కొనసాగిస్తామని హైకోర్టుకు నివేదించాల్సిన ప్రభుత్వం ఇందుకు విరుద్ధంగా యజమానుల ఖాతాలకు కాకుండా విద్యార్థుల ఖాతాలోకి ఫీజుల రీయింబర్స్‌మెంట్ నిధులు చెల్లిస్తామని తానే బూసిన కత్తిలా జీవో నెంబర్ 7 ను విడుదల చేసిందని పేర్కొన్నారు జీవో నెంబర్ 7 ను చేయడంటే పరీక్షంగా రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని రద్దు చేయాలని కుట్ర దిగి ఉందని అన్నారు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం 2008 లో ప్రారంభించిన సందర్భంలో పేద విద్యార్థుల ఉన్నంత విద్యకు చదువుకోడానికి ఫీజులు చెల్లించే ఆర్థిక సోమత లేక మొదట అడ్మిషన్ల సమయంలో ఉచితంగా సీట్లు కేటాయిస్తామని అడ్మిషన్లు పొందిన తర్వాత ప్రభుత్వం ఫీజుల రీయింబర్స్‌మెంట్ చేస్తుందని ఆరోజు ఇచ్చిన జీవో నెంబర్ 18.52 లలో పేర్కొని 18 సంవత్సరాలు అమలు చేశారని ఇప్పుడు రసీదుకు విరుద్ధంగా అడ్మిషన్ సమయంలో కాకుండా ఎప్పుడు చెల్లిస్తారో స్పష్టంగా తప్పకుండా విద్యార్థుల ఖాతాలోనే జమ చేస్తానడం అంటే హైకోర్టు తీర్పుతో ప్రభుత్వం ఏకీభవిస్తున్నట్టే నని పేర్కొన్నారు రాష్ట్ర ప్రభుత్వానికి బీసీల పట్ల ప్రేమ ఉంటే వెంటనే ఫీజు రీయిమెంట్ పథకాన్ని ఏదో విధిగా అమలు చేయాలని హైకోర్టుకు తెలపాలని అలాగే గత నాలుగు సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వేంటనే విడుదల చేయాలని కోరారు.

## అభివృద్ధిలో ప్రజలు భాగస్వామ్యం కావాలి

### మున్సిపల్ ఛైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్

**హుజూర్ నగర్, (జనంసాక్షి):**



అభివృద్ధిలో ప్రజలు భాగ స్వామ్యం కావాలని మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్ కోలా ఉదయ భాను కోరారు. సోమవారం పట్టణంలోని గోవిందపురంలో లక్ష రూపాయలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహాయ సహకారాలతో అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. పురాతన దేవాలయాలను పరిక్షించుకోవాలన్నారు. గోవిందపురంలోని అభయాంజనేయ స్వామి దేవాలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని వెల్లడించారు. హనుమ జయంతిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. హనుమ జయంతి సందర్భంగా దేవాలయంలో నిర్వహించే ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గోవిందపురంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కే వెంకటేశ్వర్లు, కే నాగేశ్వరరావు, చిలకపత్తిని సౌజన్య ధనుంజయ్, గొర్రె వీరబాబు, బండారు శ్రీనివాసు, తోకల ప్రభాకర్, గట్టు నాగేశ్వరరావు, పిచ్చయ్య పాల్గొన్నారు.

# రెండు దశాబ్దాల తర్వాత.. నాటి నేస్తాల మధుర కలయిక!

## ౦ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

**కోదాడ,( జనంసాక్షి):**
తల్లిదండ్రులు పిల్లలకు నాణ్యమైన విద్యను అందించటమే అసలైన ఆస్తి అని, విద్య ద్వారానే సమాజంలో గుర్తింపు దక్కుతుందని అలాంటి విద్యను అందించే గురువులనుగౌరవించుకోవటం ప్రతి విద్యార్థి భాధ్యత అని 2006-07 పూర్వ విద్యార్థులు అన్నారు 2006-07 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు సోమవారం కోదాడ మండలం తొగర్రాయి గ్రామం లో ఆనాటి నేస్తాల ఆత్మీయ కలయిక కార్యక్రమాన్ని నిర్వహించారు. 20 సంవత్సరాల తరువాత ఒక్కచోట కలుసు కున్న స్నేహితులు నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఆనందంగా గడిపారు. ఎవరెవరు ఏం చేస్తున్నారనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులు ఎం ఈ ఓ సలీం షరీఫ్, హెచ్ఎంలు రాజు, శ్రీదేవి, ఉపాధ్యాయులు ఏదు కొండలు, శ్రీను, తిరపయ్య లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి చేరుకోవాలనే లక్ష్యం తోనే గురువులు విద్య నేర్పుతారని, జ్ఞానాన్ని భోధించి, మా భవిష్యత్ లను తీర్చిదిద్దిన



గురువులను, స్నేహితులు అందరు ఒకే చోట కలుసుకోవటం, నాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకోవటం చాలా ఆనందంగా ఉందని అన్నారు. అనంతరం గురువులు మాట్లాడుతూ మేము పాఠాలు మా భాధ్యతగా చెప్పామని వాటిని జీవిత పాఠాలుగా మార్చుకొని ప్రతి ఒక్కరు వారికి నచ్చిన రంగంలో ఉన్నత శిఖరాలను చేరుకోవటం చాలా సంతోషంగా ఉందని , తొగర్రాయి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో విడదీయరాని అనుబంధం ఉందని,20 సంవత్సరాల తర్వాత మధుర జ్ఞాపకాలని పంచుకునే అవకాశం కల్పించిన మా శిష్యులు అందరికీ మా ఆశీస్సులు ఎల్లపుడు ఉంటాయని, మీారందరూ మంచి స్థాయిలో ఉండి గొప్ప పేరు ప్రతిష్టలు తెచ్చుకొని మీ పిల్లల్ని కూడా మీలాగే మంచి గా చదివించటం తో పాటు,సన్మార్గంలో, సంస్కృతి,సంప్రదాయాలతో పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులందరూ పాల్గొన్నారు.



## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య దిష్టిబొమ్మ దహనం

**యాదగిరిగుట్ట మే 4 (జనంసాక్షి)**
మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు పై ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసిస్తూ బీఆర్ఎస్ మండల, పట్టణ పార్టీ ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట పట్టణంలో ప్రధాన రోడ్డుపై నిరసన తెలిపారు. బిఆర్ఎస్ శ్రేణులు.ఖబర్దార్ అయిలయ్య', బీర్ల అయిలయ్య డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు.అనంతరం ప్రధాన కూడలి వద్ద బీర్ల అయిలయ్య దిష్టిబొమ్మ దహనం చేశారు. 6 సార్లు ఎమ్మెల్యేగా, ఇరిగేషన్ శాఖ, ఆర్థికశాఖ, వైద్యారోగ్య శాఖ మంత్రిగా ఈ రాష్ట్రానికి సేవ చేసిన మాజీ మంత్రి హరీశ్ రావు హోదాను మరిచి, అది స్థానం మెప్పుకోసం నోటికి వచ్చినట్టుగా మాట్లాడితే సహించేది లేదన్నారు. మాట్లాడేటప్పుడు ఆలోచించి మాట్లాడాలన్నారు. అధికారంలో ఉన్నామని విర్రవీగి నోరు జారితే తగిన గుణపాఠం చెబుతామన్నారు. ఇప్పటివరకు వరిధాన్యం కొనుగోళ్ల కేంద్రాల్లో 30 శాతం వడ్లను కొనుగోలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో రైతులే కర్రకాల్చి వాత పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య వెంటనే హరీశ్ రావు కు క్షమాపణలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## పీఏసీఎస్ చైర్మన్‌గా గుడిపాటి సైదులు బాధ్యతలు స్వీకరణ

**తుంగతుర్తి మే 4(జనంసాక్షి)**



మండల కేంద్రంలోని ది రైతు సేవా సహకార సంఘం (పీఏసీఎస్) చైర్మన్ గా గుడిపాటి సైదులు సోమవారం తిరిగి బాధ్యతలు స్వీకరించారు. హైకోర్టు తీర్పు తో ఈ మేరకు సోమవారం బాధ్యతలు చేపట్టారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతామని, ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేస్తామన్నారు. రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. రైతులకు సకాలంలో యూరియా, ఎరువులు, విత్తనాలను అందజేస్తూ సొసైటీ బలోపేతం కోసం కృషి చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేలుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సొసైటీ ఇంఛార్జీ పర్సన్ గా పనిచేస్తున్న బడే సాబ్ ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు మోడం శ్రీలత, పెండెం యాదగిరి, కాకులారపు భిక్షం రెడ్డి, పులుగుజ్జ యాకయ్య, ఎనగందుల రామచంద్రు, సొసైటీ కార్యదర్శి శేర్ల యాదగిరి, సిబ్బంది మహేష్, ఉమేష్ పాల్గొన్నారు.

## 7న కోదాడకు మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు రాక

**కోదాడ,( జనంసాక్షి):**





కోదాడలో ఈ 7న గునుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ లో నిర్వహించనున్న బి ఆర్ఎస్ శ్రేణుల నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశానికి శాసనసభ పక్ష ఉప నేత మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ముఖ్యఅతిథిగా హాజరుకానున్నారు. ఈ మేరకు ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఓ ప్రకటన విడుదల చేశారు.. ఉదయం నియోజకవర్గంలోని మునగాల మండలం తిమ్మారెడ్డి గూడెం లో నూతనంగా నిర్మించిన శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు.. ఆ తరువాత పలు ఐకెపి సెంటర్లను పరిశీలించి రైతుల సమస్యలను తెలుసుకోనున్నారు అనంతరం కోదాడ గునుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ లో నిర్వహించనున్న బీ ఆర్ఎస్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై దిశా నిర్దేశం చేయనున్నట్లు మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ స్పష్టం చేశారు.. ఈ సమావేశానికి నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ శ్రేణులు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు..

## ప్రజలకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చర్యలు

- మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి
- ప్రభావిత ప్రాంతాలను స్వయంగా పరిశీలించిన చైర్మన్



**హాలియా, మే 4 జనంసాక్షి:**
హాలియా మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం వచ్చిన తీవ్ర గాలులు, అకాల వర్షాల ప్రభావంతో పలు వార్డుల్లో భారీ నష్టం చోటుచేసుకుంది. విద్యుత్ స్తంభాలు కూలిపోవడం, చెట్లు నేలకూలడం, రహదారులపై చెట్ల కొమ్మలు పడిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తక్షణ చర్యలు చేపడుతున్నాం అని. ప్రభావిత ప్రాంతాల్లో చెట్లు, కొమ్మలను వెంటనే తొలగించి రాకపోకలను సజావుగా చేస్తున్నాం అన్నారు. విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు సంబంధిత శాఖలతో సమన్వయం కొనసాగుతోంది అని తెలిపారు.మునిసిపల్ చైర్మన్ ప్రభావిత ప్రాంతాలను స్వయంగా సందర్శించి ప్రతి వార్డులో పరిస్థితిని పరిశీలించారు. ప్రజల సమస్యలను తెలుసుకుని అధికారులకు అవసరమైన సూచనలు ఇచ్చారు.మున్సిపల్ సిబ్బందితో కలిసి చెట్లు, కొమ్మలను తొలగించే పనులను వేగవంతం చేయడంతో రాకపోకలు క్రమంగా పునరుద్ధరించబడ్డాయి. క్లిష్ట పరిస్థితుల్లో ప్రజల అండగా నిలుస్తూ సమస్యల పరిష్కారానికి వెంటనే స్పందిస్తున్నట్లు చైర్మన్ తెలిపారు.

## సంఘ అభివృద్ధి తోపాటు సమాజ సేవ

**మేళ్ళచెరువు.( జనంసాక్షి)**
సంఘ అభివృద్ధితోపాటు సమాజ సేవకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మేళ్లచెరువు ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షుడు వరగాని నాగరాజు అన్నారు. కొత్తగా ఏర్పడిన ఆర్యవైశ్య సంఘ కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం స్థానిక శ్రీ వెంకటేశ్వర కస్తూరి ఫంక్షన్ హాల్ లో ఆదివారం రాత్రి జరిగింది. ఈ కార్యక్రమానికి సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు వెంపటి వెంకటేశ్వర తో పాటు పలు హోదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గంతో ఆయన ప్రమాణ స్వీకారం చేయించారు. వర్కింగ్ ప్రెసిడెంట్ గా తూములూరి ఆదిత్య, ప్రధాన కార్యదర్శిగా కొప్పురావురి విజయ శంకర్, కోశాధికారిగా విదాల పురుషోత్తం తో పాటు మరో 28 మంది ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఆర్యవైశ్యులు పాల్గొని విజయవంతం చేశారు.



## బాలుడి భవిష్యత్తుకు భరోసా ఇవ్వాలి

### కౌన్సిలర్ సంఘవి కరుణాకర్ డిమాండ్

**భువనగిరి, మే 4 (జనంసాక్షి):** భువనగిరి మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సర్వసభ్య సమావేశంలో 32వ వార్డు కౌన్సిలర్ బల్గె సంఘవి కరుణాకర్ వార్డులోని ప్రజా సమస్యలను ప్రస్తావిస్తూ గళమెత్తారు. ఈ సందర్భంగా తారక రామా నగర్‌లో కుక్క కాటుకు గురై తీవ్రంగా గాయపడిన బాలుడు ప్రియాంశ్ ఘటనను సభ దృష్టికి తీసుకు వచ్చారు. బాలుడి పరిస్థితిని వివరించిన కౌన్సిలర్, అతని భవిష్యత్తు దృష్ట్యా మున్సిపల్ జనరల్ ఫండ్ నుంచి రూ.5 లక్షలను ప్రియాంశ్



పేరిట ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయాలని మున్సిపల్ చైర్మన్, కమిషనర్‌ను కోరారు. నిరుపేద కుటుంబానికి చెందిన ఈ బాలుడికి భరోసా కల్పించడం మున్సిపాలిటీ బాధ్యతగా చూడాలని ఆమె అభిప్రాయ పడ్డారు. అదే విధంగా కుక్క కాటు వల్ల ఏర్పడిన ఆరోగ్య సమస్యలను పరిగణన లోకి తీసుకుని, బాలుడికి తక్షణమే సదరం (ఎస్ఏడీఈఆర్ఈఎమ్) సర్టిఫికేట్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. దీంతో ప్రభుత్వ పక్షాన అందే నెలవారీ పెన్షన్‌కు అతను అర్హత సాధించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి బాధిత కుటుంబానికి తగిన సహాయం అందించాలని ఈ సందర్భంగా కౌన్సిలర్ విజ్ఞప్తి చేశారు.



## నగలదుకాణ వ్యాపారులతో ఎస్ఐ మీటింగ్

**అశ్వరావుపేట మే 4 (జనంసాక్షి):** అశ్వరావుపేట మండల వ్యాప్తంగా ఉన్న నగల దుకాణ దారులతో మీటింగ్ నిర్వహించారు ఈ మీటింగ్ ఉద్దేశించి ఎస్ఐ యాయాతి రాజు మాట్లాడుతూ నగల వ్యాపారస్తులు ప్రస్తుత కాలంలో జరుగుతున్న దొంగతనాలను దృష్టిలో ఉంచుకొని సీసీ కెమెరాలు, అలారాలు, సెక్యూరిటీ సెక్యూరిటీ గార్డులును తమ తమ షాపుల ముందు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను చేసుకోవాలని సూచించారు.

## నల్గొండ పట్టణంలో విషాదకర ఘటన



**నల్లగొండ ప్రతినిధి,మే 4, జనంసాక్షి:** నల్గొండ బస్టాండ్ ఆవరణలో గత కొంతకాలంగా భిక్షాటన చేస్తూ జీవిస్తున్న ఓ గుర్తు తెలియని వృద్ధుడు ఈరోజు మృతి చెందాడు.స్థానికులు గమనించి వెంటనే పోలీసులకు సమాచారం అందించగా, నల్గొండ టూ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ప్రస్తుతం మృతదేహాన్ని మార్చురీలో భద్రపరిచారు.మృతుడి వివరాలు తెలియరాకపోవడంతో, ఆయన ఆచూకీ గురించి ఎవరైనా సమాచారం కలిగి ఉంటే వెంటనే పోలీసులకు తెలియ జేయాలని అధికారులు కోరుతున్నారు.
సంప్రదించవలసిన నంబర్:8712670176. గుర్తు తెలియని ఈ వృద్ధుడి గురించి తెలిసిన వారు ముందుకు వచ్చి సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి.

## పిఏసిఎస్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన నాగం జయసుధ సుధాకర్ రెడ్డి



**నూతనకల్ మే04 (జనంసాక్షి)** పిఏసిఎస్ పాలక వర్గాన్ని మరో ఆరు నెలలు పొడగిస్తూ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల మేరకు సోమవారం పిఏసిఎస్ చైర్మన్ గా నాగం జయసుధ సుధాకర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు వారితోపాటు పాలకవర్గ డైరెక్టర్లు పదవీ బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సహకార సంఘం బలోపేతం తో పాటు రైతుల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తామని పేర్కొన్నారు బాధ్యతలు స్వీకరించిన చైర్మన్ ను వారి పాలకవర్గాన్ని సర్పంచులు నాయకులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో సర్పంచులు గుగులోతు కృష్ణానాయక్ జటంగి నాగలక్ష్మి గణేష్ యాదవ్, పిఏసిఎస్ డైరెక్టర్లు పసుల వెంకన్న యాదవ్ ఏలేటి నారాయణరెడ్డి మదనాచారి దాసరి కలమ్మ మట్టిపల్లి లింగయ్య యాదవ్ శ్రీను నాయక్ సంజీవరెడ్డి లింగయ్య యాదవ్ రైతులు జహంగీర్ మేడిపల్లి అశోక్ బంటు బద్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మజీద్‌ను పరామర్శించిన తుమ్మల యుగంధర్



**ఖమ్మం, (జనంసాక్షి) :** నగరంలోని 42వ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మజీద్‌కు శస్త్ర చికిత్స జరిగిన నేపథ్యంలో సోమవారం రాష్ట్ర నాయకుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ ఆయనను పరామర్శించారు. మజీద్ నివాసానికి వెళ్లిన యుగంధర్, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. దేవుని దయతో ఆయన త్వరగా కోలుకోవాలని, సంపూర్ణ ఆరోగ్యం తో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ అధ్యక్షుడు దీపక్ చౌదరి, డివిజన్ కార్పొరేటర్ శేషగిరి విజయనిర్మల, డివిజన్ అధ్యక్షుడు గౌస్,ముఖ్య నాయకులు సమద్,షౌకత్, గౌస్, ఆయిషా, షాహీన్ తదితరులు పాల్గొన్నారు.

## సాంప్రదాయ కళలకు ప్రతీకగా బ్రహ్మంగారి నాటకం

### నందిరెడ్డి ఇంద్రారెడ్డి



**చింతలపాలెం(జనంసాక్షి)** చింతలపాలెం మండల కేంద్రంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి ద్వితీయ వార్షికోత్సవ ఆరాధన సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో బ్రహ్మం గారి నాటకాన్ని చింతలపాలెం కళాకారులు ఏర్పాటు చేశారు.ఈ నాటక ప్రదర్శనను మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ,బ్రహ్మం గారి నాటకం వంటి సాంప్రదాయ కళారూపాలు మన సంస్కృతిని ప్రతిబింబిస్తూ,కొత్తతరా లకు ఆధ్యాత్మిక విలువలను చేరవేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తోడేటి మహత్యం,గుడిసె వెంకట రెడ్డి,గుజ్జుల రామిరెడ్డి,కళాకారులు గురు బ్రహ్మచారి, నందిరెడ్డి యోగానందరెడ్డి,వెంకయ్య,చుట్టాకుల కొండ, గ్రామస్తులు,భక్తులు,పెద్ద సంఖ్యలో పాల్గొని నాటకాన్ని వీక్షించారు.

## పదవ తరగతి ఫలితాల్లో సత్తా చాటిన జల్దా శ్రావ్య



**దేవరకొండ, మే 04 (జనంసాక్షి)** దేవరకొండ పట్టణంలోని తెలంగాణ మోడల్ స్కూల్, దేవరకొండలో 10వ తరగతి ఫలితాల్లో జల్దా శ్రావ్య 600లో 541 మార్కులు సాధించి ప్రతిభ చాటుకుని టాపర్‌గా నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో తల్లిదండ్రులు జల్దా చంద్రకళ భాస్కర్ సమక్షంలో శ్రావ్యను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు, ఆశీర్వాదం, ఉపాధ్యాయులు ప్రవీణ్, కర్ణాకర్, సైదులు, నాగరాజు, బిక్కు, ఖాలీద్ , సుజాత పాల్గొని శ్రావ్య కృషిని ప్రశంసించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, శ్రావ్య సాధించిన విజయం ఆమె పట్టుదల, కృషి, గురువుల మార్గదర్శకత్వం,తల్లిదండ్రుల ప్రోత్సాహానికి నిదర్శనమని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాపై టాస్క్ ఫోర్స్ దాడులు

### లారీ, మూడు ట్రాక్టర్లు, రెండు జేసీబీలు సీజ్

**బూర్గంపహాడ్ మే 04 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం లో అక్రమ ఇసుక రవాణాపై జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు మెరుపుదాడులు చేస్తున్నారు. సోమవారం మండల పరిధిలోని పినపాక ఉప్పుసాక గ్రామాల మధ్య కిన్నెరసాని వాగు నుంచి యధేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా జరుగుతుందన్న సమాచారంతో టాస్క్ ఫోర్స్ బృందం రంగంలోకి దిగింది. టాస్క్ ఫోర్స్ సీఐ రమాకాంత్ ఆధ్వర్యంలో ఎస్సైలు జలకం ప్రవీణ్, రామారావు సిబ్బందితో కలిసి ఒక లారీ, మూడు ట్రాక్టర్లు, రెండు జేసీబీలను పట్టుకుని 30 ట్రాక్టర్ల ఇసుకను అక్కడే సీజ్ చేసి వాహనాలను బూర్గంపహాడ్ పోలీసుస్టేషన్ కు తరలించారు. ఆదివారం కూడా మండలంలో ఇసుక అక్రమ రవాణాపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడిచేసి ఇసుక తరలించే వాహనాలను పట్టుకోవడంతో ఈ ప్రాంతంలో ఈ సంఘటనటాస్క్ ఫోర్స్ అధికారుల పనితీరుకు నిదర్శనంగా మారింది.



## గ్రామీణ అభివృద్ధి, ఉపాధి హామీ కార్యక్రమాలపై సమీక్ష

**వలిగొండ, మే 4 (జనంసాక్షి)** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల ప్రజా పరిషత్తు కార్యాలయము వలిగొండ లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో గ్రామీణ అభివృద్ధి , ఉపాధి హామీ కార్యక్రమాల అమలుపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు.ప్రతి గ్రామంలో 100?200 మంది కూలీలు హాజరు కావడం, అవసరమైన పనులను ముందుగానే సిద్ధం చేయడం, ప్రతి 50 మందికి ఒక మేట్నీయామకం, పని ప్రదేశాల్లో తాగునీరు, టెంట్, ఓ ఆర్ ఎస్, మెడికల్ సదుపాయాలు కల్పించడం పై ఆదేశాలు జారీ చేశారు. యాక్టివ్ జాబ్ కార్డులకు 100 శాతం ఈ కేవైసీ పూర్తి చేయాలని సూచించారు.ఇందిరమ్మ గృహాల టాయిలెట్ల నిర్మాణం వేగవంతం చేయడం, 90 పని దినాలకు ఉపాధి హామీ ద్వారా వేతనాలు చెల్లించడం, నర్సరీలు ఏర్పాటు చేసి వనమహోత్సవం కోసం పనులు గుర్తించడం పై దృష్టి పెట్టాలని తెలిపారు. అలాగే జె ఎస్ జేబీ పనుల అప్లోడ్, పాత పనుల క్లోజింగ్, కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్, ఇంకుడు గుంటలు, సోక్ పిట్ల నిర్మాణం వేగవంతం చేయాలని ఆదేశించారు.ఈ సమావేశానికి స్పెషల్ ఆఫీసర్ జగన్నాథ రావు , మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్ శ్రీ జి. జలందర్ రెడ్డి , మండల పంచాయతీ ఆఫీసర్ వై. ప్రేమలత, ఏఈ (పిఆర్) సందీప్ రెడ్డి , ఏఈ హౌసింగ్ శ్రీ కిరణ్ , ఏఈ హౌసింగ్ అశోక్ , ఏపీఓ టి. పరశురాములు , టెక్నికల్ అసిస్టెంట్లు కె. వెంకట్ రెడ్డి, ఏ. శ్రీనివాసులు, ఏ. నాగార్జున, ఏ. శంకరయ్య, కంప్యూటర్ ఆపరేటర్లు కె. వెంకటేష్, ఎం. మహేష్, గ్రామ సర్పంచ్లు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, కరోబార్లు , ఇతర అధికారులు పాల్గొన్నారు.ఈ నిర్ణయాల అమలుతో గ్రామీణాభివృద్ధి, ఉపాధి అవకాశాల పెంపు ,పారిశుద్ధ్య పరిస్థితుల మెరుగుదల సాధ్యమవుతుందని అధికారులు పేర్కొన్నారు.

## బాల్యవివాహాల నిర్మూలనలో భాగస్వాములు కావాలి

### అవగాహన కల్పిస్తున్న ఎయిడ్ సంస్థ జిల్లా బాధ్యులు ఒగ్గు సోమన్న



**పెన్ పహాడ్, మే 04 (జనంసాక్షి) :** బాల్యవివాహాల నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సంస్థ జిల్లా బాధ్యులు ఒగ్గు సోమన్న అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాల నిరోధక చట్టం 2006 ప్రకారం అమ్మాయికి 18 సంవత్సరాలలోపు అబ్బాయికి 21 సంవత్సరాలలోపు పెళ్లిళ్లు చేస్తే చట్టప్రకారం నేరం అట్టి పెళ్లిళ్ల ప్రోత్సహించిన వారికి పెళ్లిలో పాల్గొన్న వారికి లక్ష రూపాయల జరిమానా రెండు సంవత్సరాల జైలు శిక్ష విధించడం జరుగుతుందని తెలిపారు. బాల్యవివాహాలు కుదురుతున్నాయని సమాచారం తెలిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098, 100 కు సమాచారం అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్ మండల పశువైద్యాధికారి అనంతుల వెంకన్న, ఏ ఈ ఓ శ్రావణి, వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కౌన్సిల్ సమావేశంలో సమస్యల వర్షం

### పట్టణ సమస్యలపై కౌన్సిలర్ విఘ్నేష్ గళమెత్తారు



**భువనగిరి, మే 4 (జనంసాక్షి)** భువనగిరి మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో 22వ వార్డు కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్ పట్టణంలో నెలకొన్న పలు ప్రజా సమస్యలను ప్రస్తావిస్తూ గళమెత్తారు. ముఖ్యంగా పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న వీధి కుక్కల సమస్యపై ఆందోళన వ్యక్తం చేస్తూ, ప్రతి వార్డులో కుక్కల నియంత్రణ కోసం స్పష్టమైన ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని అధికారులను కోరారు .ఇందిరానగర్ ప్రాంతంలో కమ్యూనిటీ హాల్, బాబు జగ్జీవన్ రామ్ భవనం మరమ్మతులకు ఎమ్మెల్యే ఆమోదం తెలిపిన నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో పనులు ప్రారంభించని వారిని గుర్తించి, వారి అర్హత రద్దు చేసి, నిజమైన అర్హులకు అవకాశమివ్వాలని సూచించారు.కౌన్సిల్ ఎజెండాపై కూడా అభ్యంతరం వ్యక్తం చేసిన విఘ్నేష్, అత్యవసర అంశాలకు మాత్రమే ఆమోదం తెలపాలని సూచించారు. ముఖ్య అంశాలైన కొన్ని పనులకు మాత్రమే అనుమతి ఇచ్చి, మిగతా అభివృద్ధి పనులపై చర్చించేందుకు 10 రోజుల్లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.పట్టణ అభివృద్ధి పనులు వేగవంతం చేయడానికి అవసరమైన నిధులను కేటాయించాలని ఈ సందర్భంగా ఆయన అధికారులను, ప్రజాప్రతినిధులను కోరారు.

# కల్లూరు బస్టాండులో ప్రయాణికులకు ,ఆర్టీసీ సిబ్బందికి ఓఆర్ఎస్ పాకెట్ల పంపిణీ

**• ప్రారంభించిన డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ ,మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నవ్య కాంత్**

**కల్లూరు మే 04 (జనంసాక్షి)**

కల్లూరు బస్టాండ్ లో ప్రయాణికులు ఆర్టీసీ సిబ్బంది వడదెబ్బ నుండి ఉపశమనం పొందేందుకు ఓఆర్ఎస్ పాకెట్లు అందుబాటులో ఉంచినట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ, కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నవ్య కాంత్ అన్నారు. సోమవారం కల్లూరు బస్టాండ్ లో ప్రయాణికులకు ఆర్టీసీ సిబ్బందికి వడదెబ్బ నుండి ఉపశమనం పొందేందుకు ఓఆర్ఎస్ పాకెట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో వడదెబ్బకు గురికాకుండా ఉండేందుకు ప్రతి సంవత్సరం కల్లూరు బస్టాండులో ఓఆర్ఎస్ పాకెట్లు అందుబాటులో ఉంచుతున్నట్లు దానిలో భాగంగా ఈ సంవత్సరం కూడా 24 గంటలు వేసవి కాలం మొత్తం అందుబాటులో ఉంటాయని అన్నారు. ప్రయాణికులు ఆర్టీసీ సిబ్బంది వీటిని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. వడదెబ్బ నివారణకు ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ వేసవి తాపాన్ని తగ్గించి శరీరాన్ని వడదెబ్బ నుంచి కాపాడడానికి ఆర్టిసి ప్రయాణికులు , సిబ్బంది యొక్క అవసరార్థం ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు పంపిణీ



చేయడం జరిగింది అని అన్నారు. ఆర్టీసీ సిబ్బంది ప్రయాణికులు ప్రయాణం చేసే సమయంలో ఎండ వేడిమికి వడదెబ్బ నుంచి ఉపశమనం పొందడానికి , వడదెబ్బ లక్షణాలు ఉన్నవారు త్వరగా కోలుకోవడానికి ఒక ఓఆర్ఎస్ ప్యాకెట్ ని లీటర్ నీళ్లలో కలిపి సేవించడం వల్ల మెరుగైన ఫలితాలు ఉంటాయి .శరీరం కోల్పోయిన నీటిని లవణాలను భర్తీ చేసి వడదెబ్బ నుంచి కాపాడుతుంది అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో విలేజ్ బస్సు ఆఫీసర్ కిన్నెర ఆనందరావు, ప్రజలు ప్రయాణికులు, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కల్లూరు మున్సిపాలిటీ కమిషనర్ గా సిహెచ్ రాజశేఖర్ బాధ్యతల స్వీకరణ

**కల్లూరు మే 04 (జనంసాక్షి)**

కల్లూరు మున్సిపాలిటీ నూతన కమిషనర్ గా సిహెచ్ రాజశేఖర్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు కల్లూరు మున్సిపాలిటీ కమిషనర్ గా పనిచేసిన ఎం రామ దుర్గారెడ్డి నల్గొండ జిల్లా దేవరకొండ మున్సిపల్ కమిషనర్ గా బదిలీపై వెళ్లారు. నూతన కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన సిహెచ్ రాజశేఖర్ ను కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్, కౌన్సిలర్లు ఉబ్బన రాంబాబు, యాస నాగమణి శ్రీకాంత్, కార్యాలయం మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, వార్డు ఆఫీసర్లు పలువురు సిబ్బంది పూల బొకే అందించి స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ సి. హెచ్. రాజశేఖర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని గ్రామాలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. మున్సిపాలిటీ చైర్మన్, కౌన్సిలర్లు, కార్యాలయ సిబ్బంది, వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులతో సమన్వయం చేసుకుంటూ కల్లూరు మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు.



# పాతర్లపాడులో అగ్ని ప్రమాదం

## 80 ఎకరాల పంట నష్టం

- బిఆర్ఎస్, సీపీఎం నాయకులు కలిసి రైతులను పరామర్శించిన
- మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు
- ఖమ్మం జిల్లా కలెక్టర్‌ను సంప్రదించి తక్షణ సహాయం కోరారు
- రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహణ

**చింతకాని, మే 04 (జనంసాక్షి)**

చింతకాని మండలం పాతర్లపాడు గ్రామంలో జరిగిన ఘోర అగ్ని ప్రమాదంలో రైతులకు భారీ నష్టం వాటిల్లింది. ఈ ప్రమాదంలో సుమారు 80 ఎకరాల మొక్కజొన్న పంట పూర్తిగా కాలిపోయింది. అలాగే వందల సంఖ్యలో గొర్రెలు సజీవ దహనమయ్యాయి. కాటాలు వేసి నిల్వ ఉంచిన పంట బస్తాలు కూడా అగ్నికి ఆహుతయ్యాయి. ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, మధిర నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ లింగాల కమల్ రాజు గ్రామాన్ని సందర్శించి నష్టపోయిన రైతులను పరామర్శించారు. ఆయనతో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు సీపీఎం పార్టీ నాయకులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా కలెక్టర్‌తో మాట్లాడిన ఆయన, అగ్ని ప్రమాదంలో నష్టపోయిన రైతులకు తక్షణ సహాయం అందించాలని కోరారు. పంట నష్టం మరియు గొర్రెల మృతి వల్ల రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రమాదం జరిగి రెండు రోజులు గడిచినా అధికారుల నుంచి స్పందన లేకపోవడంతో, స్థానిక నాయకులు ధర్నా నిర్వహించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరావు, రాష్ట్ర కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరావు, డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు, బిఆర్ఎస్ మండల కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు, రైతు నాయకులు మరియు పలువురు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.






# కల్లూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం ప్రారంభం

**కల్లూరు మే 04(జనంసాక్షి)**

కల్లూరు సబ్ డివిజనల్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజావాణి కార్యక్రమం సోమవారం నిర్వహించారు. డివిజన్ పరిధిలోని అన్ని శాఖలకు సంబంధించిన అధికారులతో కలిసి గ్రీవెన్స్ డే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రజల నుండి అందిన వినతులు, ఫిర్యాదులను స్వీకరించి, వాటిపై తక్షణ పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు తగిన సూచనలు జారీ చేశారు. తొలిసారిగా సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి లో పలువురు రైతులు ధాన్యం కొనుగోలు, ధాన్యం రవాణాకు సంబంధించి లారీల కొరత, ఇతరత్రా సమస్యలపై సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. తక్షణమే స్పందించిన సబ్ కలెక్టర్ సంబంధిత అధికారులకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలక్కుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి సోమవారం కల్లూరు సబ్ కలెక్టర్ డివిజనల్ కార్యాలయంలో జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ ముత్తులింగయ్య, స్థానిక ఎస్సై డి హరిత, డివిజన్ పరిధిలోని అన్ని మండలాలకు సంబంధించి వివిధ శాఖల అధికారులు, వివిధ గ్రామాలకు చెందినపలువురు రైతులు ప్రజలు పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోళ్లలో వేగం పెంచాలి



**మధిర, మే 04 (జనంసాక్షి):**

ప్రభుత్వం తాను ప్రకటించిన విధంగా మొక్కజొన్న కొనుగోలు జరపాలని, రైతులను ఇబ్బంది పెట్టకుండా వెంటనే కాంటాలు వేసి సరుకులు స్వాధీన పరుచుకోవాలని బిజెపి మధిర మండల శాఖ డిమాండ్ చేసింది. మధిర మార్కెట్ యార్డ్ లో రాసులుగా పోసి ఉన్న మొక్కజొన్నలను బిజెపి బృందం సోమవారం పరిశీలించింది.. అకాల వర్షాల వల్ల మొక్కజొన్నలు తడిసిపోయే అవకాశం ఉందని ,వెంటనే ప్రభుత్వం ప్రతి గింజలు కొనుగోలు చేయాలని, రైతులను ఇబ్బంది పెట్టకుండా తేమశాతం విషయంలో ఇతర నిబంధన విషయంలో సడలింపులు జరపాలని బిజెపి డిమాండ్ చేసింది. బిజెపి మధిర మండల అధ్యక్షులు గడ్డం శ్రీహరి చౌదరి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి కాంటెస్టెడ్ అభ్యర్థి పెరుమాళ్ళపల్లి విజయరాజు, జిల్లా కార్యదర్శి రామిశెట్టి నాగేశ్వరరావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు గుండా చంద్రశేఖర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు జడ కృష్ణ, పెరుమాళ్లపల్లి మోహన్ రావు, సీనియర్ నాయకులు మధిర మున్సిపల్ కౌన్సిల్ కంటెస్టెడ్ అభ్యర్థి వరద రాజన్ , దోర్నాల రవీంద్ర, ఆమన్ రాజు, రైతులు పాల్గొన్నారు.

# ఐఎన్‌టియు సీ ఆధ్వర్యంలో టీపీఎం బహిష్కరించిన కార్మికులు

**బూర్గంపహాడ్ మే 04 (జనంసాక్షి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పేపర్ బోర్డు కార్మికుల న్యాయపరమైన డిమాండ్ల సాధనకు ఐఎన్టీయూసీ మిత్ర పక్షాల ఆధ్వర్యంలో సోమవారం టీపీఎం, సురక్షను బహిష్కరించి కార్మిక నేతలు నిరసన తెలిపారు. వేతన ఒప్పందం ముగిసి 34 రోజులు గడుస్తున్నా యాజమాన్యం నుంచి సరైన స్పందన లేకపోవడంతో కార్మికులు ఆగ్రహానికి గురై నిరసన తెలిపారు. ఈ నేపథ్యంలో టీపీఎం సురక్షను బహిష్కరిస్తున్నట్లు ఐఎన్టీయూసీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోనె రామారావు, యారం పిచ్చిరెడ్డిలు ప్రకటించారు. ఐటీసీ అడ్మిన్ బ్లాక్ ఎదుట ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్లో ఈ నిర్ణయాన్ని ప్రకటించారు. కార్మికుల కష్టార్జితంతో లాభాలు గడిస్తున్న యాజమాన్యం కనీస అవసరాలను గుర్తించకపోవడం శోచనీయమన్నారు. డిమాండ్లు నెరవేర్చేంతవరకు ఈ పోరాటం ఆగదని హెచ్చరించారు. డిమాండ్లతో పాటు 30న పదవీవిరమణ చేసిన కార్మికులకు కొత్త రిటైర్మెంట్ బెనిఫిట్ రూ. 12లక్షలు



ఇప్పించాలని, ఐటీసీ చరిత్రలో టీపీఎంను బహిష్కరించిన చరిత్ర ఐఎన్టీయూసీ దేనన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ మిత్రపక్షాల నాయకులు, ఆఫీస్ బేరర్లు, కార్మికులు పాల్గొన్నారు.